పద్మశాలీ సంఘం ఎన్నికలు ప్రశాంతం

మంచిర్యాల (ఏసీసీ), ఆగస్టు 18 : రాష్ట్ర పద్మశాలీ సంఘం ఎన్నికలు ఆదివారం జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిశాయి. రాష్ట్ర అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. రాష్ట్రంలోనే తొలి సారిగా ప్రజాస్వామ్య పద్ధతిలో బ్యాలెట్ పేపర్ ఉపయోగించి, ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిపారు. జిల్లాలో మంచిర్యాలతోపాటు చెన్నూరు, మందమర్రి ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారులు, పరిశీలకులుగా కామ రమేశ్, గుండేటి యోగేశ్వర్, వెన్నం లక్ష్మీనారాయణ వ్యవహరించారు.

మందమర్రిలో..

మందమర్రి, ఆగస్టు 18 : మందమర్రి పట్టణంలోని అంగడిబజార్ ఏరియాలో గల మార్కండేయ భవనంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్ష స్థానం కోసం బూర మల్లేశం, వల్లకాటి రాజకుమార్ పోటీ చేయగా, పట్టణంలో 800 మంది కుల సభ్యులుండగా, 300 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పద్మశాలీ సంఘం జిల్లా ఇంచార్జి, పట్టణ అధ్యక్షుడు చిలగాని సుదర్శన్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా, మంచిర్యాలకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్, ఆగస్టు 18 : పట్టణంలోని ద్వారకానగర్ కాలనీలోని శిశు మందిర్ విద్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. 196 మంది ఓటర్లకు 72 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి నాగరాణి, ప్రీసైడింగ్ అధికారి శ్రీకాంత్, పోలింగ్ అధికారి సంపత్ తెలిపారు.

గూడెంలో శ్రావణ సందడి

గూడెంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

దండేపల్లి, ఆగస్టు 18 : శ్రావణ చతుర్థశి సందర్భంగా దండేపల్లి మండలం గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొన్నది. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో 125 జంటలు సామూహిక సత్యనారాయణ స్వామివ్రతాలు ఆచరించాయి. ఈ సందర్భంగా చుట్టు పక్కల ప్రాంతాల నుంచి అధిక పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా, ట్రైకార్ చైర్మన్ కోట్నాక తిరుపతి తన జన్మదినం సందర్భంగా ఆలయంలో పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు శేషవస్త్రాలతో సన్మానించి, స్వామివారి చిత్రపటం అందజేశారు.

పర్యవేక్షణాధికారులను నియమించాలి

జన్నారం, అగస్టు 18 : విద్యాశాఖలో పర్యవేక్షణాధికారులను వెంటనే భర్తీచేయాలని ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రెండు దశాబ్దాలుగా పర్యవేక్షణాధికారులు లేకపోవడంతో విద్యాశాఖలో తీవ్రమైన సంక్షోభం నెలకొన్నదని, ప్రభుత్వం చొరవతీసుకొని వెంటనే ఉప విద్యాధికారులు, మండల విద్యాధికారులు, డైట్, బీఈడీ కళాశాల అధ్యాపకులకు ఉద్యోగోన్నతులు కల్పించి భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు తుంగూరి గోపాల్, కామెర శంకర్, టీ వెంకట్‌రాజం పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

సీసీసీ నస్పూర్, ఆగస్టు 18 : కోల్‌కతాలో ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య మంచిర్యాల జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రకళ డిమాండ్ చేశారు. సీసీసీ కార్నర్ వద్ద ఆదివారం నిరసన చేపట్టారు. చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు జంజిరాల ఉమ, కాలి విజయలక్ష్మి, సమ్మక్క, మౌనిక, గంధం రమాదేవి, శాలిని, గాజుల సత్తెమ్మ, మధులత, రమాదేవి, కొయ్యడ నాగమణి, లత, భారతి, పోచమ్మ, లక్ష్మి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

జన్నారం : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలవేస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

చెన్నూర్ : చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న గౌడ కులస్తులు

కౌటాల : చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న గౌడ సంఘం నాయకులు

పోరాట ధీరుడు సర్వాయి పాపన్న

- ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలి
- ఘనంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన నాయకులు, అధికారులు

జిల్లాలో బహుజన రాజ్యాధికార పోరాట ధీరుడు సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని చోట్లా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు నాయకులు, అధికారులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

- జన్నారం/చెన్నూర్/కోటపల్లి/భీమారం/కౌటాల/మందమర్రి/ వాంకిడి/దండేపల్లి/కాసిపేట, అగస్టు 18

- జన్నారం మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు ఎం భాస్కర్‌గౌడ్, పొనకల్ టౌన్ గౌడ సంఘం అధ్యక్షుడు పొడేటి సత్యగౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, టౌన్ అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ముజాఫర్ అలీఖాన్, మేకల మాణిక్యం, సయ్యద్ ఇసాక్, లింగన్నగౌడ్, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.
- చెన్నూర్ పట్టణంలో సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కుర్మ అశోక్ గౌడ్, నాయకులు బీ రాజాగౌడ్, కుర్మ సత్యనారాయణగౌడ్, వంగల మల్లాగౌడ్, పొన్నం మల్లేశంగౌడ్, కోటపల్లి సింగిల్ విండో చైర్మన్ పెద్దపోలు సాంబాగౌడ్, బీఆర్ఎస్ నాయకుడు రాంలాల్‌గిల్డా తదితరులు పాల్గొన్నారు.
- కోటపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ కుమార్, మోకు దెబ్బ మండలాధ్యక్షుడు ముత్యాల సంపత్ కుమార్, నాయకులు సుదర్శన్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, శంకర్ గౌడ్, సత్యగౌడ్, అంజాగౌడ్, నాయకులు బీ మల్లయ్య, వేముల రాజం, సుందిళ్ల మొండి, వెంకటి, కుమ్మరి రాజేందర్, జిల్లపల్లి సంపత్, వేముల లక్ష్మణ్, కందుల వెంకటేశ్, రాళ్ల బండి శ్రీనివాస్, కాశెట్టి రాకేశ్, ఎమ్మార్పీఎస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.
- భీమారం మండల కేంద్రంలోని హరిణీ బేకరీలో గౌడ సంఘం కులస్తులు కేక్ కట్‌చేశారు. గౌడ కులస్తులు వీరాగోణి పున్నం గౌడ్, వేముల శ్రీకాంత్ గౌడ్, వేముల శ్రావణ్ గౌడ్, సాయితేజ గౌడ్, వేముల ప్రణీత్ గౌడ్, కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.
- కౌటాల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాపన్న గౌడ్ సేవలను మాజీ ఎంపీపీ విశ్వనాథ్‌తో పాటు గౌడ సంఘం నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మౌనిష్, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి, గౌడ సంఘం నాయకులు సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అంజన్న గౌడ్, రవీందర్ గౌడ్, వినోద్ గౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.
- మందమర్రి పట్టణంలోని పాతబస్టాండ్ ఏరియా రైల్వేగేట్ సమీపంలో గల శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడిపెల్లి వెంకటేశ్ గౌడ్, నాయకులు వడ్లకొండ కనకయ్య గౌడ్, కత్తి నర్సాగౌడ్, శ్రీనివాస్, సుధగోని రవీందర్ గౌడ్, రాజాగౌడ్, మురళి, భాస్కర్, గంగాగౌడ్, ఆంజనేయులు, ప్రభాకర్ గౌడ్, భాస్కర్, ప్రసాద్, జగన్, తిరుపతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రామకృష్ణాపూర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఇక్కడ సంఘం నాయకులు తొడేటి శ్రీనివాస్ గౌడ్, గండి కుమార్, భూమా గౌడ్, పత్తి శ్రీనివాస్, శ్రీనివాస్, రమేశ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.
- వాంకిడి మండలంలోని ఖిరిడి గ్రామంలో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం నాయకులు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.
- దండేపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండలాధ్యక్షుడు బండి రవి గౌడ్, గౌరవాధ్యక్షుడు పుల్ల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల రవి గౌడ్, సభ్యులు బుర్ర శ్రీనివాస్, కుమార స్వామి, లక్ష్మీనారాయణ, సుధాకర్, శంకర్, రామస్వామి, నారాయణ, తిరుపతి, స్వామి తదితరులు పాల్గొన్నారు.
- కాసిపేట మండలం కొండాపూర్ చౌరస్తాలో మండల గౌడ సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతిని నిర్వహించారు. గౌడ సంఘం మండలాధ్యక్షుడు మార్క శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల సలహాదారు పల్లె మల్లయ్య, సామాజిక చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, సలహాదారు మద్దినేని చిన్న భీమయ్య, ఆదివాసీ సేన మండలాధ్యక్షుడు మడావి వెంకటేశ్, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు సంద్ర భూమయ్య, కాంగ్రెస్ నాయకుడు రాజమౌళి, ఐకాసా కన్వీనర్ సిలోజ్ మురళి, మండల గౌడ సంఘం సలహాదారులు నేరెల్లి బుగ్గయ్యగౌడ్, కోడూరు గురువయ్య గౌడ్, కోడూరు విద్యాసాగర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పొడేటి రాజా గౌడ్, సంయుక్త కార్యదర్శి తాటిపాముల రాజాబాబు గౌడ్, మండల యూత్ కమిటీ అధ్యక్షులు కొయ్యాడ అంజన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రావణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిలో..

కోటపల్లిలో..

దండేపల్లిలో గౌడ సంఘం నాయకులు

ఏఈవో సేవలు అభినందనీయం

హాజీపూర్, ఆగస్టు 18 : మండల వ్యవసాయ విస్తరణ అధికారి సయిండ్ల కనుకరాజు సేవలు అభినందనీయమని కర్నమామిడి మాజీ సర్పంచ్ కొట్టె మహేందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ కోటె సత్తయ్య అన్నారు. ఈ సందర్భంగా కర్నమామిడి రైతువేదికలో ఆదివారం బదిలీపై వెళ్తున్న ఏఈవో కనుకరాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

బెంబేలెత్తిస్తున్న శునకాలు

గాయపడిన నాగమ్మ, సురేశ్‌తో కౌన్సిలర్

కాగజ్‌నగర్, ఆగస్టు 18 : కాగజ్‌నగర్ పట్టణంలో ని పలు కాలనీల్లో శునకాలు బెంబేలెత్తిస్తున్నాయి. ప్రజలపై దాడులు చేసి, గాయపరుస్తున్నాయి. 15 రోజుల క్రితం 30 మందిపై దాడిచేసి, గాయపర్చగా, ఆదివారం ఒక్క రోజులోనే 15 మందిపై దాడి చేశా యి. ప్రభుత్వ దవాఖానకు వైద్యం కోసం వెళితే, సి బ్బంది, వైద్యులు సక్రమంగా సహకరించడంలేదని 8 వ వార్డు కౌన్సిలర్ ఆరోపించారు. వైద్యం విషయమై ప్రధాన వైద్యులకు ఫోన్‌చేస్తే లిఫ్ట్‌చేయడంలేదని పేర్కొన్నారు. విషయమై కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య దృష్టికి తీసుకెళ్లగా, రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

వాహనం బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

తాండూర్, ఆగస్టు 18 : తాండూర్ మండలం గోపాల్‌నగర్ మూలమలుపు వద్ద ఆదివారం ప్రమాదవశాత్తు బొలేరో వాహనం ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో డ్రైవర్‌తో పాటు మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు, తాండూర్ ఎస్ఐ డీ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అచ్చలాపూర్ నుంచి రేపల్లెవాడకు వెళ్తున్న వాహనం మూలమలుపు వద్ద అదుపు తప్పడంతో ఈ ప్రమాదం సంభవించింది. డ్రైవర్ గునిగంటి దేవానంద్, పక్కనే ఉన్న నవీన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

జైపూర్, ఆగస్టు 18 : ఉపాధ్యాయుల సమస్యలపై పీఆర్టీయూ కృషిచేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం పీఆర్టీయూ మండల సమావేశం నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడు శాంకరి ఎన్నికల అధికారిగా వ్యవహరించగా మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పత్తిపాక రాజన్న, ప్రధానకార్యదర్శిగా జీవీ అమరేందర్, అసోసియేషన్ అధ్యక్షుడిగా టీ రామ్మోహన్, మహిళా అధ్యక్షురాలిగా హైమావతి, కార్యదర్శిగా సంతోష్‌గౌడ్ ఎన్నికయ్యారు.

ఒగ్గు డోలు కళాకారుల జోగు

కౌటాల, ఆగస్టు 18 : శిర్వా గ్రామానికి చెందిన ఒగ్గు డోలు కళాకారులు ఆదివారం గ్రామంలో జోగు అడిగి భిక్షాటన చేశారు. యేటా శ్రావణ మాసం రెండో ఆదివారం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి, జోగు అడిగి శ్రీ మల్లిఖార్జున స్వామి వారికి బోనం పోయడం, మరుసటి రోజు సోమవారం శివపార్వతులకు జోగు బియ్యంతో నైవేద్యం పెట్టనున్నామని జిల్లా అధ్యక్షుడు పోలే శ్రీశైలం, మండలాధ్యక్షుడు ఈరు భీరయ్య, ప్రధాన కార్యదర్శి సింగరి, కొమురయ్య, రాజయ్య కళాకారులు పాల్గొన్నారు.

ఒక్కచోట చేరిన 2003-04 బ్యాచ్ విద్యార్థులు

ఆత్మీయ సమ్మేళనం

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 18 : మంచిర్యాలలోని కాలేజ్‌రోడ్డులోగల గర్ల్కిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2003-04 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకలను నెమరువేసుకున్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీవీఎస్ చారి, వెంకటేశ్వర్లు, రాజగోపాల్, మధుకర్, వామనమూర్తి, భీంరావ్, శ్రీనివాస్, విద్యార్థులు రవి, సుధమల్ల అశోక్ తేజ, భీంరావ్, సతీశ్, సంధ్యారాణి, సరిత, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ చైతన్యంతో రాజ్యాధికారం సాధించాలి

మందమర్రి, ఆగస్టు 18 : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు రాజకీయ చైతన్యంతోనే రాజ్యాధికారం సాధించాలని పొలిటికల్ జస్టిస్ జీవీఆర్ నాగగోని పిలుపునిచ్చారు. మందమర్రి పట్టణంలోని సాయిమిత్ర గార్డెన్‌లో ఆదివారం బీసీ ఐక్య సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో రాజకీయ సమన్యాయం అనే అంశంపై చర్చ నిర్వహించారు. జనాభాలో 80 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని, కేవలం మూడు శాతం ఉన్న అగ్రవర్ణాల వారు రాజ్యాధికారంలో కొనసాగుతున్నారఅన్నారు. ఈ కార్యక్రమానికి బీసీ కుల సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు, వీహెచ్‌పీఎస్ జాతీయ నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించగా, నాయకులు అందుగుల శ్రీనివాస్, వాసాల సాగర్, శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, వెంకటేశ్వర్ గౌడ్, సత్యనారాయణ, రమేశ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల బస్టాండ్‌లో ప్రయాణికులు

మంచిర్యాల మార్కెట్‌లో రాఖీలు కొంటున్న మహిళలు

హాజీపూర్ : తీగజాతి చెట్టుకు విరబూసిన రాఖీపూలు

నేడు రక్షాబంధన్

కొనుగోలుదారులతో మార్కెట్లలో సందడి

ప్రయాణికులతో బస్టాండ్లు కిటకిట

మంచిర్యాల టౌన్/చెన్నూర్ టౌన్/హాజీపూర్/మంచిర్యాల అర్బన్/బెల్లంపల్లి/తాండూరు/కెరమెరి, ఆగస్టు 18 : అమ్మలోని ప్రేమను, నాన్నలోని బాధ్యతను స్వీకరించే సోదరుడికి సోదరి కట్టే కంకణమే రక్షాబంధన్. ప్రతి శ్రావణ పౌర్ణమిన తోడబుట్టిన వాళ్లకు రాఖీ కట్టి, తమ పేగుబంధం కలకాలం నిలవాలని అక్కాచెల్లెళ్లంతా కోరుకుంటారు. తమ అన్న, తమ్ముడి నోరు తీపి చేసి వారంతా జీవితాంతం సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని మనసారా ఆకాంక్షిస్తారు. ఇలా అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి రాఖీ పండుగ ఒక వారధిలా నిలుస్తున్నది. నేడు రాఖీ పౌర్ణమితో పాటు జంధ్యాల పౌర్ణమి నిర్వహించాలని పండితులు పేర్కొంటున్నారు.

మార్కెట్‌లలో సందడి

రాఖీ పండుగను పురస్కరించుకొని కొనుగోలు దారులతో మార్కెట్లు సందడిగా మారాయి. రకరకాల డిజైన్ల రాఖీలను కొనుగోలు చేసేందుకు యువతులు, మహిళలు ఆసక్తి కనబరిచారు. ఇక వరుస సెలవులు రావడంతో ఆర్టీసీ బస్టాండులు కిటకిటలాడాయి. అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు బస్టాండులకు చేరుకోగా, ప్రయాణికులతో రద్దీగా మారాయి. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో సీట్లకు మించి ఎక్కుతున్నారు. సకాలంలో గమ్యస్థానానికి చేరుకోవాలన్న ఉద్దేశంతో నిలబడి సైతం ప్రయాణిస్తున్నారు.

రాఖీ పూల కనువిందు

హాజీపూర్, ఆగస్టు 18 : బుద్ధిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పయ్యావుల రాజేశం ఇంటి వద్ద విరబూసిన రాఖీ పూలు కనువిందు చేస్తున్నాయి. స్థానికులు వాటిని తిలకించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. గతంలో ప్రకృతి సిద్ధంగా లభించే ఈ పూలనే రాఖీలుగా కట్టేవారని, ప్రస్తుతం వాటి స్థానంలో ప్లాస్టిక్, కాగితం పూలను కడుతున్నారని పెద్దలు చెబుతున్నారు. రాఖీ పూల పై భాగంలో ఐదు కేసరాలు, దాని చుట్టూ వంద వరకు చిన్న చిన్న పత్రాలు ఉండడం వల్ల ఈ పుష్పాన్ని పాండవ కౌరవ పూలు అని కూడా పిలుస్తారని పయ్యావుల రాజేశం దంపతులు తెలిపారు.

గంజాయి పట్టివేత

లక్షెట్టిపేట, ఆగస్టు 18 : లక్షెట్టిపేట పట్టణంలో ఆదివారం అక్రమంగా తరలిస్తున్న 250 గ్రాముల గంజాయి పట్టుకున్నట్లు సీఐ నరేందర్ తెలిపారు. మహారాష్ట్ర బల్లర్‌పూర్ నుంచి గంజాయి సరఫరా చేస్తున్నారన్న సమాచారంతో లక్షెట్టిపేట ఎస్ఐ-2 రాజయ్య తన సిబ్బందితో ఇటిక్యాల పెట్రోల్ పంప్ సమీపంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ముత్తినేని చంద్రమౌళి, బల్లార్‌పూర్ చెందిన అర్బాస్‌ఖాన్‌ను అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు. వారి నుంచి గంజాయితో పాటు, రెండు బైకులు, రెండు సెల్‌ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపర్చామని వెల్లడించారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

కాగజ్‌నగర్/సిర్పూర్(టీ), ఆగస్టు 18 : కాంగ్రెస్ సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిర్పూర్(టీ) మండలానికి చెందిన పలువురు నాయకులు ఆదివారం పార్టీలో చేరారు. సిర్పూర్(టీ) మాజీ జడ్పీటీసీ రాంనాయక్, జాగృతి మండలాధ్యక్షురాలు అజ్మీరా విజయతో పాటు, పలువురు వార్డు సభ్యులు, కార్యకర్తలు పార్టీలో చేరగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు చౌదరి తిరుపతి, నాయకులు సమీర్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్‌సీఎస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 18 : మంచిర్యాల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తలసేమియా, సికిల్ సెల్, సికిల్ తల్ వ్యాధిగ్రస్తుల సహాయార్థం ఆదివారం పట్టణంలోని రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన అమెరికాన్ అంకాలజీ హాస్పిటల్ వైద్యులు రంజిత్ కుమార్ చిందం అభిషేక్, రాజశేఖర్, ప్రియాంకా సక్సేనా 96 మంది వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. మున్ముందు అన్నిరకాల స్పెసిలిస్ట్ డాక్టర్లను పిలిపించి, మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామని మంచిర్యాల ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ హరిచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్, తలసేమియా ట్రాన్స్‌ఫిషన్ ఇన్‌చార్జీలు కాసర్ల శ్రీనివాస్, చెంచు శంకర్ వర్మ, రెడ్‌క్రాస్ సొసైటీ కమిటీ సభ్యులు ఎడ్ల కిషన్, ఉదారి చంద్రమోహన్ గౌడ్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నేడు ప్రారంభం

బెల్లంపల్లి, ఆగస్టు 18 : బెల్లంపల్లి పట్టణం ఏఎంసీ ఏరియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తున్నటుల ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజవర్గ ప్రజలు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

జన్నారం, ఆగస్టు 18 : జన్నారం మండలం రేండ్లగూడ గ్రామంలోని తంగళ్లపెల్లి కాలనీలో గల అంగన్‌వాడి కేంద్రానికి రూ.1.90 లక్షలతో నిర్మించే ప్రహరీ నిర్మాణానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లకావత్ శ్రీనివాస్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ అల్లం రవి, అల్లం వెంకట్రాజం, ముజాఫర్ అలీఖాన్, ఎం రాజశేఖర్, ఇసాక్, మాణిక్యం పాల్గొన్నారు.

ప్రధాన కార్యదర్శిగా హన్మంతు

కాసిపేట, ఆగస్టు 18 : రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాసిపేట మండలం రొట్టెపల్లికి చెందిన పెంద్రం హన్మంతు నియమితులయ్యారు. ఈ మేరకు ఉట్నూర్‌లో నిర్వహించిన రాజ్‌గోండ